## ఘనంగా హనుమాన్ జయంతి



మల్లాపూర్: హనుమాన్ జయంతి సందర్భంగా మీర్‌పేట్ డివిజన్లోని ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి హనుమాన్ శోభయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి. తదితరులు



మేడ్చల్ : మేడ్చల్ పట్టణంలో హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీరామ్ సేన యూత్ ఆధ్వర్యంలో శోభాయాత్ర



మేడ్చల్ కలెక్టరేట్: నాగారం పాత గ్రామంలో ర్యాలీ, పాల్గొన్న మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి



మేడ్చల్ కలెక్టరేట్ :దమ్మాయిగూడ పట్టణంలో హనుమాన్ జయంతి సందర్భంగా అన్నదానం చేస్తున్న మాజీ సర్పంచ్ అనురాధయాదగిరి గౌడ్



శామీర్‌పేట: మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రి పంచముఖహనుమాన్ ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన హనుమాన్ మాలాధారులు



శామీర్‌పేట: అలియాబాద్ శ్రీరామచంద్రస్వామి జాతర సందర్భంగా హోమ పూర్ణాహుతికి శ్రీసీతారాములను తీసుకెళ్తున్న వేదపండితులు.



రామంతాపూర్ : చిల్కానగర్ డివిజన్‌లోని ఎన్జీఆర్ఐ వద్ద అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ చేస్తున్న కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ముదిరాజ్



మేడ్చల్ కలెక్టరేట్ : హనుమాన్ జయంతి సందర్భంగా నాగారం మున్సిపాలిటీలో ర్యాలీ



మేడ్చల్ కలెక్టరేట్ :హనుమాన్ జయంతి పురస్కరించుకొని నాగారంలో హనుమంతుడికి ప్రత్యేక పూజలు



శామీర్‌పేట: రథోత్సవంలో పాల్గొన్న హనుమాన్‌మాలాధారణ స్వాములు, భక్తులు.

# కృత్రిమ మేథ ద్వారా విద్యా బోధన భేష్

### మేడ్చల్‌లో సర్కారు బడిని పరిశీలించిన విద్యాశాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి



మేడ్చల్ రైల్వేస్టేషన్ రోడ్డులో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఈవీ నర్సింహారెడ్డి

**మేడ్చల్, ఏప్రిల్ 12 :** కృత్రిమ మేధ ద్వారా పాఠశాలలో జరుగుతున్న అభ్యసనం బాగుందని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఇవీ నరసింహారెడ్డి ప్రశంసించారు. మేడ్చల్ రైల్వేస్టేషన్ రోడ్డులో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను శనివారం ఆయన సందర్శించారు. పాఠశాలలో పైలెట్ ప్రాజెక్టు కింద కృత్రిమ మేధ ద్వారా జరుగుతున్న విద్యా అభ్యాసనాన్ని పరిశీలించడానికి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కృత్రిమ మేధ ద్వారా జరుగుతున్న అభ్యసనంలో ఎంతో పురోగతి ఉందని, వాంఛనీయ ఫలాలు సాధించే దిశగా అభ్యసనం జరుగుతుందని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. చదువు, ఉద్యోగం, పాఠ్యాంశాలు, కృత్రిమ మేధ ద్వారా విద్యా బోధన తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు ఆయన ఎఫ్ఎల్ఎన్ ఏఐ ఏఎక్స్ఎల్ ల్యాబ్‌ను పరిశీలించారు. బేస్ లైన్, మిడ్లైన్, ఎండ్ లైన్ ఫలితాలను పరిశీలించి, ఉత్తమ ఫలితాల సాధనకు ప్రధానోపాధ్యాయుడు రాజిరెడ్డి,ఉపాధ్యాయుల చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఈనెల 21వ తేదీన ప్రారంభించనున్న డిజిటల్ లిటరసీకి సంబంధించిన తరగతులు, ల్యాబ్ పరిశీలించారు. ఆయనతో పాటు జిల్లా విద్యాశాఖ అధికారిన విజయకుమారి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి, క్వాలిటీ కోఆర్డినేటర్ రవీందర్ రాజు , స్టాటిస్టికల్ కోఆర్డినేటర్ అయ్యన్న, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల ఉన్నారు.

## ఆకట్టుకున్న కూచిపూడి నాట్యం



**రామంతాపూర్ ,ఏప్రిల్ 12:**ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం శ్రీ గురు నృత్యాలయం నాట్య గురువులు నల్లమోలు శ్రీలక్ష్మి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. వినాయక కౌతం, పుష్పాంజలి,నటేశకౌతం, తరంగం, అన్నమాచార్య కీర్తనలు, కాలభైరవాష్టకం, తిల్లాన అంశాలను పుష్ప, ఆరోహి, అద్విక, హరిణి, హవ్య, జోషిత, కాశ్వీ, కుందన, మధులిక, రియా, సంహిత, సంవిక,శ్రేయ నాట్య భంగిమలు ఆహుతులను అలరించాయి. కళా రత్న నాట్యగురువులు డాక్టర్ ఎస్ పి భారతి టీవీ యా క్టర్ రాగిణి, శ్రీ వీరభద్ర రావు కళాకారుల ను అభినందించారు.

## భవిష్యత్‌కు అనుగుణంగా విద్యాబోధన జరగాలి



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జనార్దన్‌రెడ్డి

**మేడ్చల్, ఏప్రిల్ 12:** భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విద్యాబోధన జరగాలని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జనార్దన్‌రెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ సెట్‌లో శనివారం 'జాతీయ విద్యా విధానం, రోడ్డు భద్రత' అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో సమాజానికి ఏదీ అవసరమో గుర్తించి, అధ్యాపకులు ఆ దిశగా బోధన చేయాలన్నారు. అప్పుడే విద్యార్థులు సమాజంలో నిలదొక్కుకోగలుతారని అన్నారు. ప్రతి అధ్యాపకుడు, విద్యార్థి తమ ప్రధాన విషయానికి తోడుగా సైకాలజీ, ఆంథ్రోపాలజీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, సైకాలజీ వంటి కోర్సులు నేర్చుకోవాలని సూచించారు. రోడ్డు భద్రతా అంశంపై మాట్లాడుతూ రోడ్డు నిబంధన పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ చామకూర గోపాల్ రెడ్డి, డైరెక్టర్ వి.ఏ. నారాయణ, ప్రిన్సిపాల్ శేషుకుమార్, డీన్ డాక్టర్ దేవదాసు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## యువకుడు అదృశ్యం



కార్తీక్(ఫైల్)

**జవహర్‌నగర్, ఏప్రిల్ 12:** యువకుడు అదృశ్యమయ్యాడు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి బాలాజీనగర్‌లో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో సైదయ్య కథనం ప్రకారం... జవహర్‌నగర్ కార్పొరేషన్ బాలాజీనగర్ శివాజీనగర్‌లో మంజులాదేవీ, భర్త సురేష్, ముగ్గురు పిల్లలతో కలిసి నివసిస్తున్నారు. పెద్ద కుమారుడు కార్తీక్(22) ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఈనెల 11న ఉద్యోగానికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి బయటకు వెళ్ళి ఇంత వరకు తిరిగిరాలేదు. కార్తీక్ ఆఫీసుకు ఫోన్ చేయగా డ్యూటీ నుంచి వెళ్ళిపోయాడని తెలిపారు. దీంతో అతని ఆచూకీ కోసం వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కార్మిక శాఖ మంత్రిని వెంటనే నియమించాలి



భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డులను అందజేస్తున్న నాయకులు

**రామంతాపూర్ ఏప్రిల్ 12 :** రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ మంత్రిని వెంటనే నియమించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జె.చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. శనివారం ఉప్పల్‌లో భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జె .వెంకన్నలు ,గంగారం పట్టాభి రామయ్య తదితర కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సవాళ్లను అధిగమించే సామర్థ్యాలను సొంతం చేసుకోవాలి




కార్యక్రమంలో సీఎంఆర్ మ్యాగ్జిన్‌ను ఆవిష్కరిస్తున్న కళాశాల వైస్ చైర్మన్ భూపాల్ రెడ్డి, కార్యదర్శి శ్రీశైలం రెడ్డి తదితరులు

**మేడ్చల్, ఏప్రిల్ 12:** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ చైర్మన్ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో రాణించాలంటే మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా స్పందించే గలిగే పరిజ్ఞానాన్ని సముపార్జించాలన్నారు. సవాళ్లను అధిగమించే సామర్థ్యాలను సొంతం చేసుకోవాలని సూచించారు. అనంతరం చదువులో ప్రతిభ చూపిన విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు, నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.ఎస్. రెడ్డి, డైరెక్టర్ శ్రీశైలం రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.






## అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్

**మేడ్చల్, ఏప్రిల్ 12:** అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తున్న స్థావరంపై పోలీసులు శనివారం దాడి చేశారు. మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పూడూరు గ్రామంలోని ఒక షట్టర్ అక్రమంగా గ్యాస్ రీ ఫిల్లింగ్ చేస్తున్నట్టు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో దాడి చేశారు. గ్యాస్ సిలిండర్లతో పాటు సామగ్రిని స్వాధీనం చేశారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న సిలిండర్లు


## ఆహార, వ్యవసాయ, ప్రాసెసింగ్‌లో వేగంగా అభివృద్ధి



తెలంగాణ ఆహార, వ్యవసాయ ప్రాసెసింగ్ రంగ వృద్ధిలో వేగంగా అడుగులు వేస్తుందని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. మాదాపూర్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో శనివారం ఏర్పాటు చేసిన ఫుడ్ ఎ ఫెయిర్ 2025 కార్యక్రమానికి ఆయన తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ డైరెక్టర్ అఖిల్ గవర్, హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ సీఓఓ టీజీ శ్రీకాంత్, మిల్లెట్ బ్యాంక్ సీఈఓ విశాల్ రెడ్డితో కలిసి జ్యోతి ప్రజలను చేసి ఘనంగా ప్రారంభించారు. మూడు రోజుల పాటు కొనసాగనున్న ఈ ప్రదర్శనలో ఆయా సంస్థలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

– మాదాపూర్, ఏప్రిల్ 12

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**దుండిగల్,ఏప్రిల్ 12:** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్‌రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ తమ ప్రాంతాల్లో నెలకొన్న పలు సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కరించాలని విన్నవించారు.

ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ రాజు మాట్లాడుతూ.. ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని, అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో జరగబోయే శుభ వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆయనకు ఆహ్వాన పత్రికలను అందజేశారు.


## పోగొట్టుకున్న సెల్ ఫోన్లు అప్పగింత



పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను బాధితలకు అప్పగిస్తున్న సీఐ శ్రీనాథ్, ఎస్ఐలు దశరథ్, పరశురామ్

**శామీర్ పేట్, ఏప్రిల్ 12 :** పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను బాధితులకు శామీర్ పేట్ పోలీసులు అప్పగించారు. శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్‌ఫోన్లు పోగుట్టుకున్న భాదితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీఐ శ్రీనాథ్ నేతృత్వంలో దర్యాప్తు చేపట్టారు. ఫోన్లు సీఈఐఆర్ ద్వారా కనిపెట్టి శనివారం భాధితులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు దశరథ్, పరశురామ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలి కుటుంబానికి ఎమ్మెల్సీ పరామర్శ



బాధిత కుటుంబానికి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, నాయకులు

**మేడ్చల్ కలెక్టరేట్, ఏప్రిల్ 12:** నాగారంలోని ప్రాథమిక పాఠశాల పనిచేస్తూ ఇటీవల మృతి చెందిన ఉపాధ్యాయురాలు శ్రీమతి అనురాధ కుటుంబ సభ్యులను పీఆర్‌టీయూఎస్ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి శనివారం పరామర్శించారు. పీఆర్టీయూఎస్ టీఎస్ సంక్షేమ నిధి నుంచి రూ.లక్ష చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామేశ్వర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆనంద్ రెడ్డి, నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రా రెడ్డి, కీసర మండల అధ్యక్షులు యాదగిరి,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కల్పన,రాష్ట్ర,జిల్లా, మండల బాధ్యులు, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముస్లింల సంపదను దోచుకోవడానికే 'వక్ఫ్ బోర్డు' చట్టం

**జవహర్‌నగర్, ఏప్రిల్ 12:** ముస్లింల సంపదను దోచుచోవడానికే వక్ఫ్‌బోర్డు చట్టాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిందని, దీన్ని వెంటనే రద్దు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తోటపల్లి శంకర్ అన్నారు. కార్పొరేషన్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో వక్ఫ్‌బోర్డు చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యుడు తోటపల్లి శంకర్ ఆధ్వర్యంలో శనివారం నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదగిరి, రాములుగౌడ్, స్వరూప, జయమ్మ, ఎల్లయ్య, గంగారాం, మాధవి, మల్లిక పాల్గొన్నారు.




సీపీఐ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న నాయకులు

## కీసర పీహెచ్‌సీ వైద్యురాలిగా మనుజారెడ్డి



వైద్యురాలు మనుజారెడ్డి

**కీసర, ఏప్రిల్ 12:** కీసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలుగా కె.మనుజారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం ఆరోగ్య కేంద్రంలో ఆమె బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కీసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో రూరల్, అర్బన్ ఏరియాలకు సంబంధించిన వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

## పీర్లకొట్టం నిర్మాణానికి నిధులు కేటాయించాలి

**కీసర, ఏప్రిల్ 12:** కీసరలోని పీర్లకొట్టం నిర్మాణానికి నిధులను కేటాయించాలని కోరుతూ శనివారం ఎంపీ ఈటెల రాజేందర్‌ను స్థానిక ముస్లింలు కలిసి వినతపత్రాన్ని అందజేశారు. స్పందించి ఎంపీ ఈటెల తప్పకుండా నిధులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

## ఎస్వీనగర్‌లో చలివేంద్రం ఏర్పాటు



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ నాయకులు సుధాకర్ రెడ్డి

**మేడ్చల్ కలెక్టరేట్, ఏప్రిల్ 12:** నాగారం మున్సిపాలిటీ ఎస్వీనగర్ రోడ్ నంబర్ –1లో శ్రీ సాయి గ్రాండ్ మినీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ అధినేత ఎనిశెట్టి చంద్రమౌళి గుప్తా ఏర్పాటు చేసిన చలివేంద్రం (వాటర్ చిల్లర్)ను శనివారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొమిరెల్లి సుధాకర్‌రెడ్డిప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు జగన్ మోహన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, నవీన్ రెడ్డి, మల్లా రెడ్డి, బాల్ రాజ్, వీరారెడ్డి, అంజన్ రెడ్డి, రమణ రెడ్డి, పండగ నర్సింహా, లక్ష్మా రెడ్డి, నర్సింహా,ఈశ్వర్, వేణు,భాష తదితరులు పాల్గొన్నారు.

## అదృశ్యమైన యువకుడు శవమై కనిపించాడు



మృతుడు చందు

**పోచారం,ఏప్రిల్12:** అఅదృశ్యమైన యువకుడు శవమై కనిపించిన ఘటన పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలోని కె.ఎల్ మహేంద్రనగర్‌లో జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం .. కేఎల్ మహేంద్ర నగర్ వికలాంగుల కాలనీలో నివాసం ఉండే లొట్టి చందు (23)ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. ఈనెల 9న ఇంట్లో నుంచి బయటకు వెళ్లాడు. తల్లిదండ్రులు ఫోన్ చేస్తే స్నేహితుని ఇంట్లో క్రికెట్ మ్యాచ్ చూస్తున్నాని చెప్పాడు. అనంతరం ఘట్‌కేసర్ సమీపంలోని యంనంపేట్‌లో ఉన్నాను వస్తానని చెప్పి ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడు.అప్పటికే తల్లిదండ్రులు చందు కనిపించడం లేదని పోచారం పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈనెల 11న యంనంపేట్ గ్రామం సమీపంలో రైలును ఢీకొని మృతి చెందినట్లు రైల్వే పోలీసులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. శవాన్ని గాంధీ దవాఖానకు తరలించి శవ పరీక్ష నిర్వహించి శనివారం మృతదేహన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.